Follow: @ANNTELUGU

19-08-2026

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 225 పేజీలు-08 వెల-రూ.1

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## 2029లో మళ్ళీ మనమే 117 సీట్లతో అధికారంలోకి వస్తాం

**సర్వాయిపాపన్న విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మహా** : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏ ఒక్క కులానికో, మతానికో పరిమితం కాలేదని, బహుజనులను ఏకతాటి పైకి తెచ్చి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రజాపాలనను కాపాడుకోవాలని, మళ్లీ పాత దొరలు గద్దెనెక్కేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తెలంగాణ చరిత్రలోనే బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం అందించిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని మంత్రులు, గౌడ సంఘాల నేతల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. గౌడ, యాదవ, ముదిరాజ్, దళిత వర్గాలను ప్రోత్సహించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని

మిగతా 3వ పేజీలో

**టాప్ న్యూస్**



### స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరణ

- ఏపీ అసెంబ్లీలో చంద్రబాబు ప్రకటన

03



### హైద్రాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సామ రామ్మోహన్ రెడ్డి?

- ప్రచార విభాగంలో కీలకంగా సామ
- సామ వైపే సీఎం మొగ్గు చూపినట్లు సమాచారం

02



### అసెంబ్లీ ఎన్నికల వేళ యూపీ, పంజాబ్, గుజరాత్‌కు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లు

- నితిన్ నబిన్ నియామకాలు

02

**22ఏ భూములు విషయంలో**

# కట్టు కథలు నమ్మొద్దు

## దళారులను ఆశ్రయించొద్దు



- సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- 22ఏ నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ల అంశంపై సీఎం సమీక్ష
- ప్రజల ఆస్తి పరిరక్షణకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని వెల్లడి

**హైదరాబాద్, మహా** : ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆస్తులు కలిగిన వారు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. 22ఏ నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ల అంశంపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు సమీక్ష నిర్వహించారు.

కట్టుకథలు నమ్మొద్దు

రిజిస్ట్రేషన్ల కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ తీసుకొన్న వారి ఆస్తులు 22ఏ జాబితాలో ఉంటే, రెవెన్యూ అధికారులు రెండు రోజుల్లో పరిశీలించి, అది ప్రైవేటు భూమి అయితే రిజిస్ట్రేషన్ వెంటనే చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు 22ఏ జాబితా భూములను క్షుణ్ణంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి సరైన జాబితాను రూపొందిస్తారని తెలిపారు. అందులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని, ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ భూ హక్కుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రైవేటు భూములకు సంబంధించి ఒక్క అంగుళం భూమికి కూడా ఇబ్బంది రానివ్వమని స్పష్టం చేశారు. 22ఏ భూముల విషయంలో దళారులు, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించారు. ఎలాంటి పుకార్లు, కట్టు కథలను విశ్వసించవద్దని కోరారు. ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆస్తులు కలిగిన వారు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. 22ఏ నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ల అంశంపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు సమీక్ష నిర్వహించారు.

**కట్టుకథలు నమ్మొద్దు**

రిజిస్ట్రేషన్ల కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ తీసుకొన్న వారి ఆస్తులు 22ఏ జాబితాలో ఉంటే, రెవెన్యూ అధికారులు రెండు రోజుల్లో పరిశీలించి, అది ప్రైవేటు భూమి అయితే రిజిస్ట్రేషన్ వెంటనే చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు 22ఏ జాబితా భూములను క్షుణ్ణంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి సరైన జాబితాను రూపొందిస్తారని తెలిపారు. అందులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని, ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ భూ హక్కుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రైవేటు భూములకు సంబంధించి ఒక్క అంగుళం భూమికి కూడా ఇబ్బంది రానివ్వమని స్పష్టం చేశారు. 22ఏ భూముల విషయంలో దళారులు, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించారు. ఎలాంటి పుకార్లు, కట్టు కథలను విశ్వసించవద్దని కోరారు.



# ఇరిగేషన్ అధికారులా మజాకా..!

## జోడిమెట్లలో కనుమరుగైన నాడెం చెరువు నాలా...!

- యదేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు...!
- సూత్రపాత్రధారులు ఇరిగేషన్ అధికారులే..!
- నెలకో అధికారి బదిలీ.. దండిగా వసూళ్లు..!
- డమ్మీగా మారిన డీఈఈ అంజనేయులు, ఏఈఈ మౌనిక...!
- హెచ్ఎండీఏ జారీ చేసిన అనుమతులు రద్దు చేయాలి: వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు...!
- నిర్మాణాలు ఆపకుంటే ఇరిగేషన్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతాం.. పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి...!
- చస్తేగాని స్పందించరా.. వరద బాధితుల ఆక్రందన ...!

02

ప్రభుత్వ భూములను, సహజ వనరులను సంరక్షించాల్సిన రక్షకులే భక్షకులుగా మారితే ఇక సామాన్యుడికి దిక్కెవరు? చట్టాన్ని గౌరవించాల్సిన అధికారులే అక్రమార్కులకు అండగా నిలిస్తే వ్యవస్థ ఎటు పోతుంది? ప్రజాధనం కొల్లగొట్టుకుపోతున్నా, ప్రకృతి వనరులు ధ్వంసమవుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఘట్కేసర్ సర్కిల్ జోడిమెట్ల చౌరస్తా నాడెం చెరువు నాలాపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలు అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యానికి, లాలూచీకి సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇరిగేషన్ చట్టంలోని నిబంధనలను తుంగలో తొక్కి, నాలాను నిలువునా మింగేస్తూ, సహజ ప్రవాహాన్ని అడ్డుకుంటూ అక్రమార్కులు యథేచ్ఛగా నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే, అక్రమంగా వెలుస్తున్న బహుళ అంతస్థుల కమర్షియల్ నిర్మాణాలపై స్థానికులు గగ్గోలు పెడుతున్నా, లిఖితపూర్వకంగా ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో అక్రమాలను అడ్డుకోవాల్సిన డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) అంజనేయులు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) మౌనిక పూర్తిగా డమ్మీలుగా మారిపోయారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కళ్లముందే నాడెం నాలా కనుమరుగవుతున్నా, అక్రమ కట్టడాలు శరవేగంగా కొనసాగుతున్నా ఈ ఇద్దరు అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద కథే నడుస్తోందని వరద బాధితులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారుల ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారా లేక ముడుపుల మత్తులో జోగుతున్నారా అని వివిధ కాలనీ సంఘాల ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు.



## అర్జున అవార్డులను ప్రకటించిన కేంద్రం


- అరుమాయినాయగానికి 'జీవిత సాఫల్య' పురస్కారం
- చెస్ క్రీడాకారులు విధిత్ గుజరాతీ, దివ్య దేశ్‌ముఖ్‌లకు అర్జున అవార్డు
- తెలుగు తేజాలకు దక్కిన చోటు
- గాయత్రీ , శ్రీకాంత్ లకు అర్జున అవార్డు

04

## పసిడి పట్టులో ఐరోపా దేశాలు

04





# 22ఏ రచ్చ

## హైదరాబాద్.,. రంగారెడ్డి జిల్లాల్లో గందరగోళం

- చక్కదిద్దేపనిలో పొంగులేటి
- తప్పును ఒప్పుకొని సరిదిద్దుతున్నాం
- ధరణి తో చేసిన తప్పలకు సమాధానం చెప్పే ధైర్యం హరీష్‌రావుకు ఉందా?
- ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారు
- 15 రోజుల పాటు రోజువారీగా దరఖాస్తుల పరిశీలన
- మీడియాతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సామాన్య ప్రజల హక్కులు, ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించే బాధ్యత మాది

02

### 22ఏ నిషేదిత జాబితా వెనుక పెద్ద కుట్ర

**నేను గతంలోనే సీఎంకు చెప్పా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**హైదరాబాద్, మహా** : యాదగిరిగుట్టలో కూడా 42 వేల ఎకరాల భూమి 22ఏ కింద నిషేధిత జాబితాలో పెట్టారని, ప్రతిపక్షాలు ఇవాళ బయట పెట్టారు, కానీ ఈ విషయం 3 నెలల కిందటే అక్కడి స్థానిక ఎమ్మెల్యే నాతో చెప్పుకుని బాధపడ్డాడని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. ఇది ఎవరో ఉద్దేశపూర్వకంగా చేసినట్లు అనిపిస్తోందని, తాను అప్పుడే ముఖ్యమంత్రికి ఈ విషయం గురించి చెప్పానన్నారు. 22ఏ నిషేధిత జాబితా రావడం వెనుక కుట్ర ఉండొచ్చునని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే కుట్ర ఉందని భావిస్తున్నానన్నారు.

### పొంగులేటి మంత్రిపదవికి రాజీనామా చేయాలి

**రాత్రికి రాత్రే ఇళ్ళు నిషేదితజాబితాలోకి ఎలా వెళ్తాయి? బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీష్ ఫైర్**



**హైదరాబాద్, మహా** : సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను

మిగితా 2వ పేజీలో

### ఫీనిక్స్ నుండి 15వేల కోట్లు ఎలా వచ్చాయి?

**మంత్రి పొంగులేటిపై ఏలేటి ఆరోపణలు**



**హైదరాబాద్, మహా** : 22ఏ పై సారీ చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా అందులో ఉందని చెప్పడానికి సిగ్గుండాలి. మీరు అకౌంటబులిటీ తీసుకొని ఎందుకు మంత్రి పదవికి రాజీనామా చేయడం లేదు పొంగులేటి? ఏ రకంగా ఫీనిక్స్ కంపెనీ నుంచి రూ. 15,000 కోట్లు మీ కంపెనీ ఖాతాలోకి వచ్చాయి?" అంటూ బీజేఎల్పీనేత ఏలేటి మహేశ్వరరెడ్డి మంత్రి పొంగులేటి పై తీవ్ర ఆరోపణలు చేశారు.

# ఇరిగేషన్ అధికారులా మజాకా..!

**మహా, సిటీ బ్యూరో:**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, ఘట్కేసర్ సర్కిల్, పోచారం డివిజన్, జోడిమెట్ల చౌరస్తా వద్ద నాడెం చెరువు నాలాపై కొనసాగుతున్న నిర్మాణాల వ్యవహారం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో చెరువులు, నాలాలు, కుంటలు, సహజ నీటి ప్రవాహ మార్గాల పరిరక్షణ కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తోంది. ఒకవైపు అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామని అధికారులు ప్రకటిస్తుండగా, మరోవైపు ప్రజలకు ప్రాణాధారమైన జలమార్గాలే క్రమంగా ఆక్రమణలకు గురవుతూ కనుమరుగవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఒకప్పుడు వర్షపు నీటిని సాఫీగా తరలిస్తూ పరిసర కాలనీలను ముంపు ముప్పు నుంచి కాపాడిన నాడెం చెరువు నాలా నేడు భారీ కాంక్రీట్ నిర్మాణాల మధ్య తన ఉనికిని కోల్పోతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాలా హద్దులు క్రమంగా కుంచించుకుపోతుండగా, దాని సహజ ప్రవాహ మార్గాన్ని మార్చేస్తూ బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య సముదాయాలు నిర్మితమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై పలు మార్లు ఫిర్యాదులు చేసినా, వార్తలు ప్రచురితమైనా, బాధితులు అధికారుల కార్యాలయాల చుట్టూ తిరిగినా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత వర్షాకాలంలో హిమగిరి కాలనీ, డాక్టర్స్ కాలనీ, కాకతీయ కాలనీ, విజయసాయి కాలనీ, పోచారం కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ తదితర ప్రాంతాల ప్రజలు తీవ్ర




ముంపు సమస్యలను ఎదుర్కొన్నారు. ఇళ్లలోకి నీరు చేరడం, వాహనాలు మునిగిపోవడం, కుటుంబాలు రాత్రిళ్లు నిద్ర లేకుండా గడపడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నప్పటికీ, ఆ పరిస్థితులకు ప్రధాన కారణంగా చెబుతున్న నాలా ఆక్రమణలపై మాత్రం ఇప్పటికీ నిర్ణయాత్మక చర్యలు కనిపించడం లేదని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు, గతంలో ఇదే నిర్మాణాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన అధికారులు మారిన తర్వాత పరిస్థితులు ఒక్కసారిగా మారిపోవడం, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్మాణాలు నిరాటంకంగా కొనసాగడం, సంబంధిత శాఖల మధ్య పరస్పర బాధ్యతారాహిత్యం కనిపించడం వంటి పరిణామాలు ఈ వ్యవహారంపై మరిన్ని సందేహాలను రేకెత్తిస్తున్నాయి. నాలాలను రక్షించాల్సిన ఇరిగేషన్ శాఖ, నిర్మాణాలను పర్యవేక్షించాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం, అనుమతులను పరిశీలించాల్సిన ఇతర శాఖలు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాయా లేదా అన్న ప్రశ్నలు ఇప్పుడు స్థానికుల నుంచే కాకుండా ప్రజాప్రతినిధులు, వరద బాధితుల నుంచీ వినిపిస్తున్నాయి. నాలా గర్భంలోనే నిర్మాణాలు కొనసాగుతున్నాయంటూ ఆరోపణలు వస్తున్నా, రా




త్రింబవళ్లు పనులు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నా, సంబంధిత అధికారులు మాత్రం మౌనం వీడకపోవడం పరిస్థితి తీవ్రతను మరింత పెంచుతోంది. దీంతో "ప్రజల ప్రాణాలా ముఖ్యమా..? లేక అక్రమ నిర్మాణాలా ముఖ్యమా..?" అనే ప్రశ్న ఇప్పుడు జోడిమెట్ల ప్రాంత ప్రజల నోట మారుమోగుతోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి నాడెం చెరువు నాలా అసలు హద్దులను గుర్తించి, ఆక్రమణలపై చర్యలు తీసుకుంటారా..? లేక మరో వరద విపత్తు సంభవించిన తర్వాత మేల్కొంటారా..? అనే ప్రశ్నకు సమాధానం కోసం స్థానికులు ఎదురుచూస్తున్నారు. నాడెం నాలా ఉనికిని ప్రమాదంలో పడేశారని కమిషనర్‌కు సమగ్ర నివేదిక ఇవ్వనున్నారు. బాధ్యత గల స్థానాల్లో ఉండి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలతో పాటు, వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయనున్నారు. ఈ నివేదికలో గతంలో జరిగిన బదిలీల వివరాలను, బిల్డర్ల నుంచి అధికారులు దండిగా వసూలు చేసిన లీలలను కూడా పొందుపరిచినట్లు సమాచారం.

**హెచ్ఎండీఏ అనుమతులు రద్దు చేయాలి:**

నాలాను కబ్జా చేసి నిర్మిస్తున్న ఈ అక్రమ కట్టడాలకు హెచ్ఎండీఏ ఏ ప్రాతిపదికన అనుమతులు జారీ చేసిందో స్పష్టత ఇవ్వాలని నాడెం నాలా పరివాహక ప్రాంత కాలనీల ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు పత్రాలతో, ఇరిగేషన్ అధికారుల లాలూచీతో సాధించిన ఎన్ఓసీల ఆధారంగానే ఈ అనుమతులు లభించాయని స్థానిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. నాలా ప్రవాహాన్ని పూర్తిగా మార్చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా ఇరుకైన స్థలంలో భారీ పిల్లర్లు లేపుతున్నా హెచ్ఎండీఏ నిఘా విభాగానికి కనబడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ నకిలీ, లాలూచీ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో వర్షాకాలంలో వరద నీరు సాఫీగా సాగిపోవడానికి దారి లేక, చుట్టుపక్కల కాలనీలన్నీ ముంపునకు గురై వేలాది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోడిమెట్ల నాలా కబ్జా వల్ల ప్రధానంగా హిమగిరి కాలనీ, డాక్టర్స్ కాలనీ, కాకతీయ కాలనీ, అన్నానగర్ కాలనీ,




విజయసాయి కాలనీ, పోచారం కాలనీ, ఎమ్ఎల్ఆర్ కాలనీ, అరుంధతి కాలనీ, వెంకటేశ్వర కాలనీల ఉనికి తీవ్ర ప్రమాదంలో పడిందని, చిన్న వర్షానికే ఇవన్నీ జలమయం అవుతున్నాయని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇరిగేషన్, హెచ్ఎండీఏ అధికారులపై బాధితులు,**




**కాలనీ అధ్యక్షుల ఆగ్రహం:**

నాడెం నాలా కబ్జా వ్యవహారంలో ఇరిగేషన్, హెచ్ఎండీఏ అధికారుల తీరుపై స్థానిక కాలనీల అధ్యక్షులు, బాధితులు నిప్పులు చెరుగుతున్నారు. తాము సర్వస్వం కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నా అధికారులు ముడుపుల మత్తులో జోగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నేరుగా అధికారులనే టార్గెట్ చేస్తూ విడివిడిగా తమ నిరసన గళాన్ని విప్పారు.

**ఫిర్యాదు చేసినా కదలని 'హైడ్రా'.. 'పరిశీలిస్తాం' మాటలకే పరిమితం!**

స్థానిక ఇరిగేషన్ అధికారులు పూర్తిగా కబ్జాదారులతో కుమ్మక్కవడంతో, విసిగిపోయిన వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బాధితులు 'హైడ్రా'ను ఆశ్రయించారు. నాడెం నాలా కబ్జా, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన పూర్తి ఆధారాలు, ఫోటోలు, వీడియోలతో కూడిన రాతపూర్వక ఫిర్యాదును ఇప్పటికే 'హైడ్రా' ఉన్నతాధికారులకు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, నాలాల కబ్జాలపై బుల్డోజర్లతో విరుచుకుపడే హైడ్రా.. జోడిమెట్ల విషయానికి వచ్చేసరికి మాత్రం తాత్సారం చేస్తోందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు ఇచ్చి ఇన్ని రోజులవుతున్నా "పరిశీలిస్తాం.. పరిశీలిస్తాం" అనే సాకులు వెతుకుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. హైడ్రా అధికారుల ఈ తాత్సారం అక్రమార్కులకు మరింత బలాన్ని ఇస్తోందని, వారి అండ చూసుకునే నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కు సమగ్ర నివేదిక!**

క్షేత్రస్థాయి అధికారులు అంజనేయులు, మౌనికల అవినీతి లీలలపై కాలనీ ప్రతినిధులు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కు కూడా ఫిర్యాదు చేయడానికి సర్వం సిద్ధం చేశారు. కింది స్థాయి అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కై కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని, నాడెం నాలా ఉనికిని ప్రమాదంలో పడేశారని కమిషనర్‌కు సమగ్ర నివేదిక ఇవ్వనున్నారు. బాధ్యత గల స్థానాల్లో ఉండి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలతో పాటు, వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయనున్నారు. ఈ నివేదికలో గతంలో జరిగిన బదిలీల వివరాలను, బిల్డర్ల నుంచి అధికారులు దండిగా వసూలు చేసిన లీలలను కూడా పొందుపరిచినట్లు సమాచారం.

**చస్తే గాని స్పందించరా.. వరద బాధితుల ఆక్రందన**

నాడెం నాలా దురాక్రమణ, నాలా మధ్యలో అక్రమ నిర్మాణాలు, అధికారులు అవలంబిస్తున్న తీరు స్థానికుల్లో తీవ్ర ఆగ్రహాన్ని, ఆందోళనను కలిగిస్తోంది. నాడెం నాలాను నిలువునా మింగేస్తూ, వరద ప్రవాహాన్ని అడ్డుకుంటూ వెలుస్తున్న అక్రమ కట్టడాల వల్ల రాబోయే రోజుల్లో ఏ క్షణమైనా ముంపు ముప్పు పొంచి ఉంది.

"ప్రజల ప్రాణాలు పోతేగానీ అధికారులు స్పందించరా?" అని బాధితులు తీవ్ర ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ఘోరం జరిగి, కాలనీలు మునిగిపోయి, ప్రాణ నష్టం సంభవించిన తర్వాత వచ్చి మొసలి కన్నీరు కార్చడం కంటే.. ఇప్పుడే మేల్కొనాలని స్థానిక కాలనీ వాసులు హెచ్చరిస్తున్నారు.

**విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ జరపాలి!**

నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాలకు బాటలు వేసిన హెచ్ఎండీఏ అధికారుల పాత్రపై తక్షణమే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేత ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి. ఇరిగేషన్ అధికారులతో కలిసి తప్పుడు నివేదికలు సృష్టించి, నాడెం చెరువు నాలాపై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు జారీ చేసిన హెచ్ఎండీఏ అనుమతులను తక్షణమే రద్దు చేయాలి. అవినీతికి పాల్పడి, ప్రజా రక్షణను పణంగా పెట్టి కబ్జాదారులతో చేతులు కలిపిన ప్రతీ అధికారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారిని కఠినంగా శిక్షించినప్పుడే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి నాడెం చెరువు నాలాను కాపాడాలని వరద బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

**"అధికారులు కబ్జాదారులకు ఏజెంట్లుగా మారారు: జి. నాగరాజు (డాక్టర్స్ కాలనీ ప్రతినిధి)**



ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిన ఇరిగేషన్ అధికారులు పూర్తిగా కబ్జాదారులకు ఏజెంట్లుగా మారిపోయారు. కాలనీ వాసుల రక్షణ కంటే వారికి అందుతున్న ముడుపులే ఎక్కువయ్యాయి. విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను కూల్చేవరకు మేము వెనకడుగు వేసేది లేదు.

**"బాధ్యులైన అధికారులను జైలుకు పంపాలి: కె. దయాకర్ (హిమగిరి కాలనీ ప్రతినిధి)**



అక్రమ కట్టడాల యజమానుల నుంచి నెలవారీగా భారీ ఎత్తున ముడుపులు అందుతుండడం వల్లే ఇక్కడి అధికారులు డమ్మీలుగా మారిపోయారు. ప్రభుత్వ ఆస్తులను, ప్రజా హక్కులను కాపాడాల్సిన వారే ఇలా కబ్జాదారులతో చేతులు కలిపి లాలూచీ పడడం సిగ్గుచేటు. ఈ అక్రమ వసూళ్ల పర్వంపై ఏసీబీతో పాటు ఉన్నత స్థాయి విచారణ జరిపించి దోషులను జైలుకు పంపాల్సిందే.

**"అక్రమ నిర్మాణాల వెనుక కోట్ల రూపాయల అవినీతి: రమేష్ (ఎమ్ఎల్ఆర్ కాలనీ ప్రతినిధి)**

నిబంధనల ప్రకారం నాలాల పక్కన ఎలాంటి కాంక్రీట్ కట్టడాలు చేపట్టకూడదు. కానీ ఇక్కడ రూల్స్ అన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. బిల్డర్లు ఇష్టారాజ్యంగా పిల్లర్లు లేపుతున్నా స్థానిక ఏఈఈ, డీఈఈలు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక కోట్ల రూపాయల లాలూచీ దాగి ఉంది. ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరపాలి

**"నిర్మాణాలు ఆపకుంటే ఇరిగేషన్ కార్యాలయం ముందు ధర్నా: పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి..!**



నాడెం నాలా పరిరక్షణకై స్థానిక ప్రజల పక్షాన పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి రంగంలోకి దిగారు. నాలాపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయకపోతే ఊరుకునేది లేదని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. కబ్జాదారుల వెనుక ఎంతటి రాజకీయ హస్తం ఉన్నా సరే ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. లేనిపక్షంలో బాధ్యులైన ఇరిగేషన్ అధికారుల కార్యాలయం ముందు కాలనీ వాసులందరితో కలిసి భారీ ఎత్తున ధర్నాకు దిగుతామని, అక్రమాలను అడ్డుకునే వరకు పోరాటం ఆపేది లేదని ఆయన అల్టిమేటం జారీ చేశారు.

**"అధికారుల అవినీతి బండారాన్ని బట్టబయలు చేస్తాం: ఆకిటి కృష్ణారెడ్డి (హిమగిరి కాలనీ ప్రెసిడెంట్)"**




మా కళ్లముందే నాలాను మింగేస్తుంటే డీఈఈ అంజనేయులు, ఏఈఈ మౌనిక నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడం వెనుక ఉన్న అంతర్యమేంటి? ఇరిగేషన్ అధికారుల పరోక్ష అండ చూసుకునే బిల్డర్లు యథేచ్ఛగా రెచ్చిపోతున్నారు. నాలా వెడల్పును సగానికి పైగా తగ్గించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి చేతులు మారింది. తక్షణమే ఉన్నతాధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోకపోతే ఇరిగేషన్ అధికారుల అవినీతి బండారాన్ని ఆధారాలతో సహా బట్టబయలు చేస్తాం.

**"ఏ ముంపు వచ్చినా డీఈఈ, ఏఈఈలదే పూర్తి బాధ్యత: ఇ. రవికుమార్ (డాక్టర్స్ కాలనీ ప్రెసిడెంట్)"**



ఇరిగేషన్ శాఖకు చెందిన కింది స్థాయి అధికారులు నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతూ బిల్డర్లకు పనులు పూర్తి చేసుకోవడానికి లోపాయికారీగా సమయం ఇస్తున్నారు. హెచ్ఎండీఏ జారీ చేసిన తప్పుడు అనుమతులను తక్షణమే రద్దు చేసి, నాలాను పూర్వ రూపానికి తీసుకురావాలి. అధికారుల అలసత్వం వల్ల స్థానికులు తీవ్ర అభద్రతాభావానికి గురవుతున్నారు, రేపు ఏ ముంపు ముంచుకొచ్చినా దానికి డీఈఈ, ఏఈఈలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది.

**"అమాయక ప్రజలను బలిపెడతారా?: ఎస్ శ్రీనివాస్ (డాక్టర్స్ కాలనీ)**



చిన్న వర్షానికే ఇక్కడ కాలనీలన్నీ జలమయం అవుతున్నాయి. రేపు భారీ వర్షాలు వస్తే మా ఇళ్ల పరిస్థితి ఏంటి? అధికారుల నిర్లక్ష్యానికి, స్వార్థానికి అమాయక ప్రజలు బలికావాలా? నిబంధనల ప్రకారం బఫర్ జోన్ వదిలిపెట్టకుండా అక్రమ కట్టడాలు కడుతుంటే కళ్లు మూసుకున్న ఇరిగేషన్ అధికారులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**"అధికారులను సస్పెండ్ చేసే వరకు పోరాటం ఆపం: ఎమ్. వెంకటేష్ (విజయసాయి కాలనీ ప్రతినిధి)**

నాడెం నాలా బఫర్ జోన్ నిబంధనలను ఇక్కడ ఇరిగేషన్ అధికారులే స్వయంగా తుంగలో తొక్కారు. నాలా ప్రవాహాన్ని ప్రకృతి విరుద్ధంగా మార్చడం వల్ల చుట్టుపక్కల కాలనీలు మునగడమే కాకుండా భూగర్భ జలాలు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉంది. అక్రమాలకు పాల్పడిన బిల్డర్లతో పాటు వారికి సహకరించిన ప్రతి అధికారిని సర్వీస్ నుంచి సస్పెండ్ చేసే వరకు మా పోరాటం ఆపే ప్రసక్తే లేదు.

## హైద్రాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగాసామా రామ్మోహన్ రెడ్డి?


**సీఎం గ్రీన్ సిగ్నల్**

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి దాదాపు ఖరారయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగంలో కీలకంగా పనిచేసిన సామా రామ్మోహన్ రెడ్డి అభ్యర్థిత్వానికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. గత రెండేళ్ళుగా పార్టీ తరుపున, ప్రతిపక్షాలను కౌంటర్ చేస్తూ బలమైన వాదనలు వినిపించిన సామా అభ్యర్థిత్వంపై సీఎం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. గ్రాడ్యుయేట్ ఎన్ రోల్ మెంట్ ప్రక్రియ కూడా సామా టీమ్ ప్రారంభించింది. ఈ పదవిపై అనేకమంది కన్నేసినా.. ఫైనల్ గా సామా వైపు సీఎం సానుకూలంగా ఉన్నట్లు చెబుతున్నారు. నల్లగొండఖమ్మం వరంగల్ పై త్వరలో స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.

## అసెంబ్లీ ఎన్నికల వేళ..

**యూపీ, పంజాబ్, గుజరాత్‌కు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లు**

**ఢిల్లీ, మహా :** వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ ఇప్పటి నుంచి వ్యూహాలకు పదును పెడుతోంది. ఉత్తర్ ప్రదేశ్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మంగళవారం ఆయా రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌లు, కోఇన్‌ఛార్జ్‌లను నియమించారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ వెల్లడించింది. ఈ మేరకు బీజేపీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఉత్తర్‌ప్రదేశ్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా రాజ్యసభ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను నియమించారు. కోఇన్‌ఛార్జ్‌గా జాతీయ కార్యదర్శి జగదీశ్ ఈశ్వర్‌భాయ్ పటేల్‌కు బాధ్యతలు అప్పగించారు. దేశ రాజకీయాల్లో కీలక రాష్ట్రంగా ఉన్న యూపీలో 2027 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల సమ



న్వయం, ఎన్నికల వ్యూహంపై తావ్డే బృందం దృష్టి పెట్టనుంది. ఇక పంజాబ్ రాష్ట్ర భాజపా ఇన్‌ఛార్జ్‌గా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సతీశ్ పూనియాను నియమించారు. అలాగే గుజరాత్ బాధ్యతలను రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్‌కు అప్పగించారు. ఇతర రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌ల నియామకాలను త్వరలో చేపడతామని బీజేపీ తెలిపింది.

## 22ఎ రచ్చ

**హైదరాబాద్, మహా :** ఇది పేదల ప్రభుత్వం. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ పేదవాడికి అన్యాయం చేయదని, పేదవాడి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా ఈ ప్రభుత్వం తీసుకోదని, వారి హక్కులు, ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ, 22ఏ నిషేధిత జాబితా వల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోమారు స్పష్టం చేస్తూ సమస్య పరిష్కార ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని 24 గంటల్లోనే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4 మొత్తం 34 రిజిస్ట్రేషన్లు జరిగాయని మంత్రి వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 22ఏ నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సరిదిద్దుతోందని తెలిపారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా పొరపాటును పారదర్శకంగా అంగీకరించి . అదే సమయంలో జరిగిన తప్పును సరిదిద్దే బాధ్యతను కూడా తీసుకున్నామని ప్రజలను ఇబ్బందుల్లో వదిలేసే ప్రభుత్వం తమది కాదని స్పష్టం చేశారు.



వివిధ జీవోలు, మెమోల ద్వారా గత ప్రభుత్వాల కాలంలో క్రమబద్ధీకరించబడిన ప్రైవేట్ భూములు, హైకోర్టు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులు పొందిన స్థలాలు ఆన్‌లైన్ అప్‌లోడింగ్‌లో సాంకేతిక లోపం కారణంగా 22ఏ జాబితాలోకి వచ్చాయని మంత్రి వివరించారు. ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే గుర్తించిందని, బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పునరుద్ధరించామని తెలిపారు. 22ఏ సమస్యల త్వరిత పరిష్కారం కోసం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ, ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, రాబోయే 15 రోజుల పాటు ఈ కమిటీ రోజువారీగా దరఖాస్తులను పరిశీలించి జెన్యూన్ ప్రైవేట్ ఆస్తులన్నింటినీ తక్షణమే క్లియర్ చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కావాలనే 22ఏలో భూములు పెట్టి, వాటిని తొలగించడానికి డబ్బులు వసూలు చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలపై మంత్రి పొంగులేటి ఘాటుగా స్పందించారు. "విమర్శలు చేయడం చాలా సులువు.. కానీ బాధ్యత తీసుకోవడం అంత సులువు కాదు. 22ఏ విషయంలో పొరపాటు జరిగిందని మేము బహిరంగంగా అంగీకరించాం.. ఆ పొరపాటును సరిదిద్దే బాధ్యతను కూడా తీసుకున్నాం. వారు పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ధరణి పేరుతో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు, జరిగిన తప్పులకు ఏనాడైనా బాధ్యత తీసుకున్నారా? కనీసం క్షమాపణ చెప్పారా?" అని ప్రశ్నించారు.

తప్పు జరిగితే దాన్ని అధికారుల మీదకు నెట్టేసి చేతులు దులుపుకోవడం తమ ప్రభుత్వ విధానం కాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పొరపాటును అంగీకరించామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న హరీశ్ రావుకు ఇప్పటికీ 30 శాతం కమిషన్లు ఎందుకు గుర్తుకొస్తున్నాయో ప్రజలకు తెలుసు. వాళ్లు ఏ పద్ధతిలో పాలన సాగించారో ప్రజలు మరిచిపోలేదు. ఇప్పుడు పేదల సమస్యను పరిష్కరిస్తున్న ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం చాలా సులభం. కానీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారో కూడా సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం విషయంలో జరిగిన పరిణామాలకు హరీశ్ రావు ఏనాడైనా బాధ్యత తీసుకున్నారా? ఇప్పుడు నేను మాత్రం నా శాఖలో పొరపాటు జరిగిందని చెప్పి, దానికి పరిష్కారం చూపేందుకు బాధ్యత తీసుకుంటున్నాను. ఇదే తేడా అని మంత్రి స్పష్టం చేశారు.

ఆరోపణలకు ఆధారాలు చూపాలి

బిజెఎల్‌పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై మంత్రి స్పందిస్తూ తాటాకు చప్పుళ్లకు నేను భయపడను. నాపై ఏదైనా ఆరోపణ చేస్తే ఆధారాలతో మాట్లాడాలి. ఆధారం ఉంటే ప్రజల ముందు పెట్టాలి. ఫీనిక్స్, రాఘవ తదితర సంస్థలతో వ్యాపార రంగంలో లావాదేవీలు జరగడం సహజం. వాటిని పట్టుకుని రాజకీయ ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. నేను రెండు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్నాను. అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. ఒక్కరోజులో వేల కోట్లకు ఎదిగిన వ్యక్తిని కాదు. నా వ్యాపార ప్రస్థానం, నా నేపథ్యం గురించి ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఆరోపణలు చేసేవారు ముందుగా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని మంత్రి హితవు పలికారు

## పొంగులేటి మంత్రి పదవికి రాజీనామా చేయాలి

( మొదటి పేజీ తరువాయి )

వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు.



### రాజన్న ఆశయాలబాటలో...

# నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం
# శెట్టు బత్తుల బ్రదర్స్

## సేవలో ముందడుగు.. విశ్వసనీయతలో ప్రత్యేక స్థానం

మహా స్పెషల్




యాళ్ల జగదీశ్.. వరుపులరాజా.. సన్నిహితుడు









**ప్రత్తిపాడు(కాకినాడ జిల్లా), మహా :** రాజకీయాల్లో పదవులు మారొచ్చు.. పరిస్థితులు మారొచ్చు.. కానీ ఒకసారి ఇచ్చిన మాటకు కట్టుబడి, నాయకుడిపై నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే వ్యక్తులే నిజమైన కార్యకర్తలుగా, నాయకులుగా గుర్తింపు పొందుతారు. అలాంటి నమ్మకానికి, సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తున్నారు శెట్టు బత్తుల బ్రదర్స్. పదవి లేకున్నా ప్రజల్లో పలుకుబడి.. ప్రచారం లేకున్నా సేవలో ముందడుగు.. అవసరం వచ్చినప్పుడు మాత్రం ముందుగా స్పందించే మనస్తత్వం వీరి ప్రత్యేకతగా స్థానికులు పేర్కొంటున్నారు.

**రాజన్నతో అనుబంధం..**

దివంగత నేత వరుపుల జోగిరాజు రాజన్నతో శెట్టు బత్తుల బ్రదర్స్‌కు సన్నిహిత అనుబంధం ఉంది. రాజన్నతో కలిసి ఎన్నో ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటూ.. ఆయన ఆలోచనా విధానాన్ని దగ్గరగా చూసిన వారిలో వీరూ ఉన్నారు. రాజన్నకు అత్యంత సన్నిహితుడిగా, ఆయన రాజకీయ ప్రయాణంలో నమ్మకమైన అనుచరుడిగా ఉన్న యాళ్ల జగదీష్ తోనూ వీరి అనుబంధం కొనసాగుతోంది. రాజన్న లేని లోటు ఉన్నప్పటికీ.. ఆయన చూపించిన ప్రజా సేవా మార్గం మాత్రం ఆగకూడదనే ఆలోచనతో ముందుకు సాగుతున్నారు. రాజన్న రాజకీయాల్లో ఉన్న సమయంలో ఒక కార్యక్రమం అంటే కేవలం రాజకీయ సభగా కాకుండా.. ప్రజల సమస్యలను తెలుసుకునే వేదికగా భావించే వారని ఆయన అనుచరులు గుర్తుచేస్తారు. మెడికల్ క్యాంపులు కావచ్చు.. గ్రామ సభలు కావచ్చు.. పేద కుటుంబాలకు సహాయం కావచ్చు.. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో రాజన్నతో పాటు శెట్టు బత్తుల బ్రదర్స్ కనిపించేవారు. “మనిషికి అండగా నిలవాలి.. కష్టంలో ఉన్నప్పుడు తోడుగా ఉండాలి” అనే ఆలోచనను రాజన్న నుంచి నేర్చుకున్నామని వారు చెబుతారు.

**బజగదీష్ అన్నకు నమ్మకమైన బలగం**

పార్టీ కార్యక్రమం అయినా.. కార్యకర్త సమస్య అయినా.. గ్రామంలో ప్రజా సమస్య అయినా.. స్పందించడంలో శెట్టు బత్తుల బ్రదర్స్ ముందుంటారని కార్యకర్తలు చెబుతున్నారు. కీలకనేత యాళ్ల జగదీష్ తో ఉన్న అనుబంధం కూడా సంవత్సరాలుగా కొనసాగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది. “సమస్య ఏదైనా ముందు మన వాళ్లకు అండగా నిలవాలి” అనే భావనతో కార్యకర్తల మధ్య సమన్వయం చేస్తూ.. అవసరమైన చోట సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారు.

**పదవి లేకున్నా.. ప్రజల్లో ప్రత్యేక స్థానం**

వీరి ప్రత్యేకత ఏమిటంటే.. అధికారిక పదవి కోసం ఎదురు చూడరు. తమకు ఉన్న పరిచయాలు, వనరులు, సమయాన్ని ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించాలనే ఆలోచనతో పనిచేస్తున్నారు. పదవి ద్వారా వచ్చే గౌరవం ఒకటి.. మనిషికి కష్టం వచ్చినప్పుడు పక్కన నిలబడటం ద్వారా వచ్చే గౌరవం మరొకటి అనే భావనతోనే వీరి సేవా ప్రయాణం సాగుతోంది. అందుకే స్థానికంగా పలువురు వీరిని రాజకీయ నాయకులుగా మాత్రమే కాకుండా.. అవసర సమయంలో అందుబాటులో ఉండే కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారు.

**వ్యాపారంలో విజయం.. సేవలో బాధ్యత**

శెట్టు బత్తుల బ్రదర్స్ వ్యాపార రంగంలోనూ తమకంటూ గుర్తింపు సాధించారు. తమ కష్టంతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడంతో పాటు.. దాని ద్వారా అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వ్యాపారం ద్వారా ఉపాధి.. సేవ ద్వారా భరోసా అనే రెండు మార్గాల్లో ముందుకు సాగుతున్నారు. పేద విద్యార్థులకు విద్యా సహాయం, పుస్తకాలు, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు అందించడం.. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం.. అవసరమైన వారికి వైద్య సహాయం అందించడం.. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కారానికి సహకరించడం.. పండుగల సందర్భంగా పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, దుస్తులు అందించడం.. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం.. వృద్ధులు, నిరుపేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం..

ఇలా తమకు సాధ్యమైన ప్రతి మార్గంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. సేవా కార్యక్రమం చేసిన తర్వాత ఫొటోలు, ప్రచారం కోసం కాకుండా.. అవసరమైన వ్యక్తికి సహాయం చేరిందా లేదా అన్నదే ముఖ్యమని భావించే విధానం వీరిలో కనిపిస్తుందని స్థానికులు చెబుతున్నారు. ప్రజలకు అవసరం ఉన్నప్పుడు కనిపించడం.. కష్టం తీరే వరకు అండగా ఉండడం తమ బాధ్యతగా భావిస్తున్నారు. అందుకే వీరి సేవా కార్యక్రమాల్లో ఆర్భాటం కంటే ఆచరణకే ప్రాధాన్యత ఉంటుందనే అభిప్రాయం వినిపిస్తోంది.

**రాజన్న కల.. సత్యప్రభ రాజా అభివృద్ధి బాట**

ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధిలో ముందుండాలన్నది రాజన్న ఆశయాల్లో ఒకటిగా ఆయన అనుచరులు చెబుతుంటారు. ప్రస్తుతం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో.. వాటికి ప్రజల్లో మరింత చేరువ కల్పించేందుకు శెట్టు బత్తుల బ్రదర్స్ తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఎమ్మెల్యే గ్రామాల్లో పర్యటించినప్పుడు కార్యకర్తలను సమన్వయం చేయడం.. ప్రజల సమస్యలను తెలుసుకోవడం.. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం.. అవసరమైన చోట సహకరించడం వంటి కార్యక్రమాల్లో ముందుంటున్నారు. రాజన్న ఆశయం.. సత్యప్రభ రాజా గారి అభివృద్ధి బాట.. కార్యకర్తల కష్టం.. ప్రజల అవసరం — ఈ నాలుగు అంశాలను అనుసంధానించే ప్రయత్నంలో శెట్టు బత్తుల బ్రదర్స్ పాత్ర కనిపిస్తోంది. గ్రామంలో ఎవరికైనా కష్టం వస్తే.. “మేమున్నాం” అంటూ ముందుకు రావడం వీరి మరో ప్రత్యేకతగా స్థానికులు చెబుతున్నారు. కార్యకర్తకు వ్యక్తిగత సమస్య వచ్చినా.. పేద కుటుంబానికి ఆర్థిక ఇబ్బంది ఎదురైనా.. అత్యవసర వైద్య పరిస్థితి వచ్చినా.. తమ పరిధిలో సహాయం అందించేందుకు ముందుకు వస్తుంటారు. అర్ధరాత్రి ఫోన్ వచ్చినా స్పందించాలి.. అవసరమైతే అక్కడికే వెళ్లాలి.. సమస్య పరిష్కారం అయ్యే వరకు తోడుగా ఉండాలి అనే విధానంతో పనిచేస్తున్నారని వారి సన్నిహితులు చెబుతున్నారు.

**సేవలో మరో అడుగు..**

స్వాతంత్ర్య దినోత్సవం, రాజన్న వర్ధంతి వంటి సందర్భాల్లో భారీ అన్నదానాలు, రక్తదాన శిబిరాలు, ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఇవి కేవలం ఒక రోజు కార్యక్రమాలుగా కాకుండా.. ప్రజలతో తమ అనుబంధాన్ని మరింత బలపరిచే సేవా కార్యక్రమాలుగా కొనసాగిస్తున్నారు. రాజకీయాల్లో ఎవరికి ఎంత పదవి ఉందన్నది ఒక వైపు.. ప్రజల మధ్య ఎవరికి ఎంత నమ్మకం ఉందన్నది మరో వైపు. ఆ విషయంలో శెట్టు బత్తుల బ్రదర్స్ పేరు ప్రత్యేకంగా వినిపిస్తోంది. “రాజన్న తర్వాత మాకు ధైర్యం ఇచ్చిన పేర్లలో జగదీష్ అన్న ఒకరు.. ఆయనతో పాటు శెట్టు బత్తుల అన్నలు కూడా మా కష్టాల్లో ముందుంటారు” అని పలువురు కార్యకర్తలు చెబుతున్నారు. అందుకే వీరిని చాలామంది రాజకీయ అనుచరులుగా కాకుండా.. తమ కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రాజన్న నేర్పిన సేవా స్ఫూర్తి.. జగదీష్ అన్న చూపిస్తున్న నాయకత్వం.. సత్యప్రభ రాజా గారి అభివృద్ధి బాట..

ప్రజలు, కార్యకర్తలతో ఆ అనుబంధాన్ని కొనసాగిస్తున్న శెట్టు బత్తుల బ్రదర్స్.. ఈ నాలుగు అంశాల మధ్య ఒక బలమైన అనుబంధం కనిపిస్తోంది. రాజన్న భౌతికంగా దూరమైనా.. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే వారిలో తమ వంతు పాత్ర ఉండాలనే లక్ష్యంతో శెట్టు బత్తుల బ్రదర్స్ కొనసాగుతున్నారు. వ్యాపారంలో ఎదుగుదల.. సేవలో బాధ్యత.. నాయకత్వంపై విశ్వాసం.. ప్రజలపై ఆప్యాయత.. కార్యకర్తలపై అండ.. ఇవే శెట్టు బత్తుల బ్రదర్స్ ప్రయాణానికి బలమైన పునాదులు. రాజన్న చూపించిన సేవా మార్గం.. జగదీష్ అన్నతో కొనసాగుతున్న విశ్వాసం.. సత్యప్రభ రాజా గారి అభివృద్ధి బాటకు సహకారం.. ప్రజలతో విడదీయరాని అనుబంధం. ఇదే శెట్టు బత్తుల బ్రదర్స్ ప్రత్యేకత. రాజన్న ఆశయాలు కేవలం జ్ఞాపకాలుగా మిగలకుండా.. వాటిని ఆచరణలో కొనసాగించే వ్యక్తులు ఉన్నంతకాలం ఆయన ఆశయాలు సజీవంగానే ఉంటాయి. ఆ సేవా ప్రయాణంలో శెట్టు బత్తుల బ్రదర్స్ ఒక బలమైన అడుగు.. ఒక నమ్మకమైన పేరు.. ఒక విశ్వసనీయమైన అనుబంధం

---

# స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరణ

**ఏపీ అసెంబ్లీలో చంద్రబాబు ప్రకటన**



**అమరావతి, మహా:** "పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాల సామాజిక, రాజకీయ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. మంగళవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతూ కేబినెట్ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని సీఎం ప్రకటించగానే సభ "జయహో బీసీ" నినాదాలతో దద్దరిల్లింది. ఈ నిర్ణయంతో కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించుకుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, బీసీ రిజర్వేషన్ల కోసమే ప్రత్యేకంగా కేబినెట్ సమావేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లను బీసీలకు వర్తింపజేయనున్నట్టు ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టం స్ఫూర్తితో, నిబంధనలకు లోబడే ఈ పెంపును అమలు చేస్తున్నామని వివరించారు. 1995, 2001, 2006, 2013 సంవత్సరాల్లో టీడీపీ ప్రభుత్వ హయాంలో 34 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని ఆయన సభకు గుర్తుచేశారు. ఈ 34 శాతం రిజర్వేషన్ల ప్రతిపాదనను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించాలని ఆయన కోరారు.

---

# 2029లో మళ్ళీ మనమే 117 సీట్లతో అధికారంలోకి వస్తాం

( మొదటి పేజీ తరువాయి )



సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన నేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం నిత్యం స్ఫూర్తి నింపేలా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న గౌడ్ విగ్రహానికి ఉండాలన్నారు. 2029లో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమావ్యక్తం చేశారు. నేత, గీత కార్మికులకు పింఛన్ ఇవ్వాలని ఆదేశించామన్నారు. ప్రభుత్వ పొలాలు ఎక్కడున్నా ఈత, తాటిచెట్లు పెంచాలని రేవంత్ రెడ్డి సూచించారు. వాటిని పెంచితే కల్తీ లేని కల్లు వస్తుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువ గట్ల వెంబడి నాటాలన్నారు. కులవృత్తులను గౌరవిస్తూనే పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ చదివించాలని తల్లిదండ్రులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కుటుంబ న్యాయం మాత్రమే జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం అందించిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కేటీఆర్, హరీశ్‌రావు ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో కరవు రావాలని కోరుకుంటూ అఘోరాలతో చేతబడులు చేయించారని ఆరోపించారు. పాత దొరల పాలన మళ్లీ రావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

---

# ఏజన్సీ ప్రజలకు అందని ప్రభుత్వ వైద్యం

**కారేపల్లి, మహా:** ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం వైద్య సేవలు అందటం లేదని, వైద్య సేవలందించాలనే ఆలోచనకూడా ప్రభుత్వానికి ఉన్నట్లుకనిపించటం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ని సీపీఐ(ఎం) బృందం సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించింది. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది, మందుల లభ్యత, వైద్య పరికరాలు, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పేద, గిరిజన ప్రజలు ప్రభుత్వ వైద్యంపైనే ఆధారపడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్ రే, రోగ నిర్ధారణ పరికరాలు అందుబాటులో లేకపోవడంతో పేదలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లి మండల ప్రజల వైద్య అవసరాల దృష్ట్యా కారేపల్లి పీహెచ్సీ ని సీహెచ్సీ గా అప్ గ్రేడ్ చేసి 50 పడకలను అందుబాటులోకి తేవాలని డిమాండ్ ఉన్న ప్రభుత్వ ఆ దిశగా చర్యలు తీసుకోవటం లేదన్నారు. కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులు, వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

---



# అర్హత కలిగిన ఓటరు పేరు తప్పిపోకుండా చూడాలి.!

**ఇబ్రహీంపట్నం ఆర్డిఓ వై శ్రీనివాసరెడ్డి**
**డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌పై బిఎల్ఓలకు అవగాహన సమావేశం**

ఇబ్రహీంపట్నం ఆగస్టు 18 మహా: ఆదిభట్ల సర్కిల్-15 పరిధిలోని రాగన్నగూడ కార్యాలయంలో మంగళవారం డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పై బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్‌వైజర్లు, సూపర్‌వైజర్ కోఆర్డినేటర్లకు, ఆర్డీఓ, డిసిలు ముఖ్యమైన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, ఈఆర్వో డిప్యూటీ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి, ఏఈఆర్ఓలు పాల్గొని, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ ప్రచురణ అనంతరం చేపట్టాల్సిన చర్యలు, ఓటర్లకు నోటీసుల జారీ, క్లెయిమ్స్ ఆబ్జెక్షన్స్ స్వీకరణ, హియరింగ్ ప్రక్రియ బిఎల్ఓ యాప్ లో వివరాల నమోదు వంటి అంశాలపై సిబ్బందికి సమగ్రంగా వివరించారు. ఈనెల 17న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ ప్రచురించబడిందని, అక్టోబర్ 1న క్వాలిఫై తేదీగా పరిగణించబడుతుందని అధికారులు తెలిపారు. పేరు చేర్పు, తొలగింపు లేదా వివరాల సవరణకు సంబంధించిన క్లెయిమ్స్ ఆబ్జెక్షన్ ను వచ్చే నెల 16 వరకు సమర్పించాలని వివరించారు. ప్రతి బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్, సూపర్వైజర్ కోఆర్డినేటర్ తమ పరిధిలోని ప్రక్రియను సమన్వయంతో నిర్వహిస్తూ, అర్హత కలిగిన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించడం, నోటీసులు సక్రమంగా అందజేయడం, క్లెయిమ్స్ ఆబ్జెక్షన్ ను నిబంధనల ప్రకారం నిర్వహించి, ఇయర్రింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని, ఇబ్రహీంపట్నం ఆర్డీవో వై శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ, ఆదిభట్ల సర్కిల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ ప్రక్రియలో ఎటువంటి అర్హత కలిగిన ఓటరు పేరు తప్పిపోకుండా, తప్పు లేదా అనర్హమైన నమోదులను నిబంధనల ప్రకారం పరిశీలిస్తూ ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

---

# పారిశుధ్య నిర్వహణలో అలసత్వానికి తావు లేదు

**శానిటేషన్ పనులను ఆకస్మికంగా పరిశీలించిన బల్దియా కమిషనర్ టి.వెంకన్న**

**వరంగల్, కార్పొరేషన్ మహా ;** గ్రేటర్ వరంగల్ నగర వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న ఆదేశించారు.మంగళవారం నగరంలోని 39వ డివిజన్ జన్మభూమి జంక్షన్ ప్రాంతంలో కమిషనర్ ఆకస్మికంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనుల నిర్వహణ, సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించి, శానిటరీ జవాన్లు, సిబ్బందితో మాట్లాడి ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న పారిశుధ్య పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.డివిజన్‌లో స్వచ్ఛ ఆటోలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా ఇంటింటికీ వస్తున్నాయా? అని స్థానికులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్న కమిషనర్.. గృహాల నుంచి సేకరించే వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేర్వేరుగా సేకరించాలని స్పష్టం చేశారు. చెత్త వేరు చేసి అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యర్థాల ◌కేరణలోఎలాంటినిర్లక్ష్యంవహించవద్దని అధికారులను ఆదేశించారు.తనిఖీల్లో భాగంగా రోడ్డుపక్కన కన్స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్ (C&D) వ్యర్థాలు పేరుకుపోయి ఉండటాన్ని కమిషనర్ గమనించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యర్థాలను రోడ్డుపై వేసిన భవన యజమానిపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై శానిటరీ జవాన్‌ను ఆరా తీశారు. సంబంధిత భవన యజమానికి జరిమానా విధించడంతో పాటు C&D వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.అనంతరం హంటర్ రోడ్ లోని ఏ ఎస్ ఎం కళాశాల వద్ద స్వీపింగ్ మిషన్ల పనితీరును పరిశీలించిన కమిషనర్, పారిశుధ్య పనుల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన పారిశుధ్య నిర్వహణను నిరంతరం కొనసాగించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్లు నరేందర్, గోల్కొండ శ్రీను, డిప్యూటీ ఇంజనీర్ రాజ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ భీమయ్య తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్
# జీవితం అందరికీ ఆదర్శం

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు**



**వvరంగల్, బ్యూరో మహా;** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ. పుష్పలత, సహాయ అధికారి శంకరయ్య తో పాటు గౌడ కుల సంఘ నాయకులు చిర్ర రాజు గౌడ్, గట్టు రమేష్ గౌడ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, అనంత రమేష్ గౌడ్, లక్ష్మణ్, జనగాం శ్రీనివాస్ గౌడ్ తదితరులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బహుజనుల కోసం పోరాడి, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఒక చరిత్ర అని పేర్కొన్నారు. గౌడ కులంలో జన్మించిన పాపన్న గౌడ్ బహుజనుల కోసం పాలకులను ఎదిరించి, స్వరాజ్యాన్ని స్థాపించి ప్రజలకు సేవ చేశారని తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, సేవలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గౌడ కుల సంఘ నాయకులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంప్రదాయ సోయగం


**మహా :** తిరునెల్వేలిలో జరిగిన సఫా గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి శ్రీయ శరణ్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ కంచీవరం చీరలో మెరిసిన ఆమె అందం, ఆభరణాల అలంకరణ కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చింది. ఎరుపు, బంగారు రంగుల కలయికతో రూపొందించిన కంచీవరం చీరను శ్రీయ శరణ్ ధరించారు. చీరపై ఉన్న సున్నితమైన జరీ, అల్లికల డిజైన్లు ఆమె సంప్రదాయ లుక్‌ను మరింత అందంగా తీర్చిదిద్దాయి. దీనికి సరిపోయేలా బంగారు అంచులతో కూడిన ఎరుపు రంగు బ్లౌజ్‌ను ధరించారు.

మెడలో దేవాలయ శిల్పాల డిజైన్లతో రూపొందించిన పొడవైన బంగారు హారాలు, చెవులకు సంప్రదాయ జుంకాలు, చేతులకు వరుసగా బంగారు గాజులు, వేలికి స్టేట్‌మెంట్ రింగ్‌తో శ్రీయ శరణ్ ప్రత్యేకంగా కనిపించారు. నుదుటన ఎరుపు బొట్టు, వేవీ హెయిర్‌స్టైల్‌తో ఆమె సంప్రదాయ భారతీయ సౌందర్యాన్ని ప్రతిబింబించారు. సింపుల్ బ్యాక్‌డ్రాప్ ముందు ఆమె ఇచ్చిన ఫొటోలకు అభిమానుల నుంచి మంచి స్పందన లభించింది.

తెలుగు చిత్ర పరిశ్రమలో 'ఇష్టం' సినిమాతో 2001లో కథానాయికగా శ్రీయ శరణ్ పరిచయమయ్యారు. ఆ తర్వాత 'సంతోషం' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం హిందీ చిత్ర పరిశ్రమలో 'తుఝే మేరీ కసం'తో అడుగుపెట్టారు. రజనీకాంత్ సరసన నటించిన 'శివాజీ' చిత్రంతో దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు సంపాదించారు. 'అవారాపన్', 'మనం', 'దృశ్యం' సిరీస్, 'ఆర్ఆర్ఆర్' వంటి చిత్రాలు ఆమె కెరీర్‌లో కీలకంగా నిలిచాయి.ప్రస్తుతం కూడా శ్రీయ శరణ్ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'దృశ్యం 3', తమిళ చిత్రం 'సండక్కారి', 'మిరాయ్'తో పాటు 'స్పేస్ జెన్: చంద్రయాన్' వెబ్ సిరీస్‌లోనూ ఆమె నటిస్తున్నారు. విభిన్న భాషల్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులకు మరింత చేరువవుతున్న శ్రీయ శరణ్, తాజాగా సంప్రదాయ చీరకట్టులో కనిపించి మరోసారి తన అందంతో అభిమానులను ఆకట్టుకున్నారు.



# ప్రమోషన్స్‌పై నయన్ కొత్త వైఖరి



**మహా :** సినిమా ప్రమోషన్లకు దూరంగా ఉండే నయనతార విషయంలో ఇప్పుడు ఆసక్తికరమైన మార్పు కనిపిస్తోంది. సాధారణంగా తాను నటించే సినిమాలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలకు హాజరుకాకూడదనే నిబంధనతోనే ఆమె సినిమాలు అంగీకరిస్తారని సినీ వర్గాల్లో చాలాకాలంగా ప్రచారం ఉంది. పారితోషికం పెంచినా ఈ విషయంలో తన నిర్ణయాన్ని మార్చుకోరని చెబుతుంటారు. అయితే ఇటీవల కొన్ని సినిమాల విషయంలో నయనతార ప్రమోషన్లలో కనిపించడం చర్చనీయాంశంగా మారింది.గతంలో చిరంజీవితో కలిసి నటించిన 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్‌ఫాదర్' వంటి చిత్రాల ప్రచార కార్యక్రమాలకు నయనతార దూరంగా ఉన్నారు. 'గాడ్‌ఫాదర్'లో కీలక పాత్ర పోషించినప్పటికీ సినిమా ప్రమోషన్లలో ఆమె పెద్దగా కనిపించలేదు. దీంతో నయనతార ప్రమోషన్లకు ఎందుకు దూరంగా ఉంటారనే చర్చ అప్పట్లో ఎక్కువగా జరిగింది.అయితే నిర్మాతగా మారిన తర్వాత ఆమె వైఖరిలో మరో కోణం బయటపడింది. తాను నిర్మించిన 'కనెక్ట్' సినిమాకు నయనతార స్వయంగా ప్రచారం నిర్వహించారు. తెలుగు, తమిళ భాషల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొంటూ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో సొంత నిర్మాణ సంస్థ సినిమాలకు ఒకలా, ఇతర నిర్మాతల చిత్రాలకు మరోలా వ్యవహరిస్తున్నారంటూ అప్పట్లో విమర్శలు కూడా ఎదురయ్యాయి.సినిమాలతో పాటు వ్యాపార రంగంలోనూ నయనతార అడుగుపెట్టారు. స్కిన్‌కేర్ ఉత్పత్తుల బ్రాండ్‌ను ప్రారంభించి వ్యాపార కార్యకలాపాలపై దృష్టి పెట్టారు. బ్రాండ్ ప్రచారంలో భాగంగా ప్రకటనల్లో నటించడంతో పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విదేశాల్లో నిర్వహించిన ప్రెస్ మీట్లలోనూ తన భర్తతో కలిసి పాల్గొన్నారు. దీంతో వ్యాపార ప్రచారానికి సమయం కేటాయిస్తున్న నయనతార సినిమాల ప్రమోషన్లకు మాత్రం ఎందుకు దూరంగా ఉంటారంటూ సోషల్ మీడియాలో చర్చ సాగింది.ఇటీవల 'మన శంకర వరప్రసాద్' విషయంలోనూ ఆమె ప్రమోషనల్ ఈవెంట్లకు ప్రత్యక్షంగా హాజరు కాలేదు. అయితే సినిమా షూటింగ్ ప్రారంభం, ముగింపు సందర్భాల్లో వీడియోల ద్వారా అభిమానులను పలకరించారు. నయనతారను ప్రమోషన్లకు ఒప్పించేందుకు దర్శకుడు అనిల్ రావిపూడి ప్రత్యేకంగా ప్రయత్నించారని చిరంజీవి కూడా పలు సందర్భాల్లో ప్రస్తావించారు.ఇక 'టాక్సిక్' ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి నయనతార హాజరు కావడం మాత్రం అందరినీ ఆశ్చర్యపరిచింది. హీరో యష్ స్వయంగా ఫోన్ చేయడంతో కార్యక్రమానికి రావడానికి అంగీకరించానని ఆమె వెల్లడించారు. ప్రమోషన్లకు దూరంగా ఉండటానికి ప్రత్యేకమైన కారణం ఏమీ లేదని, ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనడం తనకు సాధ్యం కాకపోవడంతోనే సాధారణంగా ప్రచార కార్యక్రమాలకు దూరంగా ఉంటానని ఆమె వివరణ ఇచ్చినట్లు సమాచారం. ఇంటర్వ్యూలకు కూడా ఎక్కువగా దూరంగా ఉండే నయనతార 'టాక్సిక్'కు సంబంధించిన ప్రచారంలో మాత్రం పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. దీంతో రాబోయే సినిమాల విషయంలోనూ ఆమె ఇదే విధానాన్ని కొనసాగిస్తారా? లేక ప్రమోషనల్ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా కనిపిస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా, ఇటీవల నయనతార ప్రమోషన్ల విషయంలో చూపిస్తున్న మార్పు సినీ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.

# 'వారణాసి' మేకింగ్‌పై ప్రత్యేక డాక్యుమెంటరీ

**మహా :** సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి కలయికలో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. భారీ బడ్జెట్, అంతర్జాతీయ స్థాయి నిర్మాణ ప్రమాణాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లోనే కాకుండా సినీ వర్గాల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో సినిమా నిర్మాణం వెనుక జరుగుతున్న ఆసక్తికర ప్రక్రియను ప్రేక్షకులకు పరిచయం చేసేందుకు ప్రత్యేకంగా మేకింగ్ డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు సమాచారం.

'వారణాసి' కోసం భారీ యాక్షన్ సన్నివేశాలు, విస్తృతమైన సెట్స్, అత్యాధునిక విజువల్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జంతువులతో చిత్రీకరించే క్లిష్టమైన సన్నివేశాల కోసం చిత్రబృందం చేపడుతున్న ప్రత్యేక ఏర్పాట్లు, రిహార్సల్స్, సాంకేతిక ప్రక్రియను కూడా డాక్యుమెంటరీలో చూపించనున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. షూటింగ్ సమయంలో ఎదురైన సవాళ్లు, భారీ సన్నివేశాల రూపకల్పన, వాటి వెనుక నటీనటులు, దర్శకుడు, సాంకేతిక నిపుణులు చేసిన కృషిని ఇందులో పొందుపరిచే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఈ మేకింగ్ డాక్యుమెంటరీకి ప్రముఖ డాక్యుమెంటరీ దర్శకుడు గోగితా చిక్వైడ్జే పనిచేస్తున్నట్లు IMDbలో నమోదైన వివరాల ఆధారంగా వార్తలు వెలువడ్డాయి. అయితే దీనిపై 'వారణాసి' చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. సినిమా నిర్మాణంలో అనుసరిస్తున్న అంతర్జాతీయ స్థాయి విధానాలు, భారీ యాక్షన్ సన్నివేశాల వెనుక ఉన్న శ్రమ, సాంకేతిక నైపుణ్యాలను ప్రేక్షకులకు చూపించడమే డాక్యుమెంటరీ ప్రధాన ఉద్దేశంగా భావిస్తున్నారు.

సినిమా విడుదల సమయంలో ప్రమోషనల్ కంటెంట్‌గా లేదా విడుదల అనంతరం ప్రత్యేక ఫీచర్‌గా ఈ డాక్యుమెంటరీని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా షూటింగ్ సెట్స్‌లో చోటుచేసుకున్న ఆసక్తికర ఘటనలు, కీలక సన్నివేశాల రూపకల్పన, నటీనటుల అనుభవాలు, సాంకేతిక బృందం ఎదుర్కొన్న సవాళ్లను ఇందులో చూపిస్తే సినిమాపై మరింత ఆసక్తి పెరిగే అవకాశం ఉంది.

మహేశ్‌బాబు, రాజమౌళి కలయికలో వస్తున్న తొలి చిత్రం కావడంతో 'వారణాసి' ఇప్పటికే భారీ క్రేజ్ సొంతం చేసుకుంది. ఇప్పుడు సినిమా మేకింగ్ ప్రక్రియపైనే ప్రత్యేక డాక్యుమెంటరీ రూపొందిస్తున్నారనే ప్రచారం ప్రాజెక్ట్‌పై మరింత ఆసక్తిని పెంచుతోంది. అయితే డాక్యుమెంటరీ ఎప్పుడు విడుదల కానుంది, దాని నిడివి ఎంత, ఏ వేదికపై అందుబాటులోకి వస్తుంది వంటి పూర్తి వివరాలు చిత్రబృందంఅధికారికంగా వెల్లడించాల్సి ఉంది.





# OG 2'పై పెరుగుతున్న అంచనాలు

**మహా :** పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'OG 2' సినిమాపై తాజాగా పలు ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. 'OG' చిత్రానికి కొనసాగింపుగా రూపొందనున్న ఈ సీక్వెల్ కథ, స్క్రీన్‌ప్లేకు సంబంధించిన ప్రాథమిక పనులు పూర్తయినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మేకర్స్ కథను మరింత విస్తృతంగా తీర్చిదిద్దడంతో పాటు స్క్రిప్ట్‌ను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం సినిమా ప్రీప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.పవన్ కల్యాణ్ ప్రస్తుతం రాజకీయ బాధ్యతల్లో బిజీగా ఉండటంతో 'OG 2' షూటింగ్ వెంటనే ప్రారంభమయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు సమాచారం. పరిస్థితులు అనుకూలిస్తే 2027 వేసవిలో చిత్రీకరణ మొదలయ్యే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈలోపు దర్శకుడు సుజీత్ తన తదుపరి ప్రాజెక్ట్ 'బ్లడీ రోమియో' పనులను పూర్తి చేసే దిశగా ముందుకు సాగుతున్నట్లు టాక్.

ఇక 'OG 2' కథను మొదటి భాగం కంటే మరింత విస్తృతమైన నేపథ్యంతో తెరకెక్కించేందుకు సుజీత్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. 'OG'లో పవన్ కల్యాణ్ పోషించిన ఓజస్ గంభీర పాత్రకు సంబంధించిన గతాన్ని ఈ సీక్వెల్‌లో మరింత లోతుగా చూపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా ముంబై అండర్‌వరల్డ్‌లోకి అడుగుపెట్టడానికి ముందు ఓజస్‌కు జపాన్‌తో ఉన్న అనుబంధం, అక్కడి నేపథ్యం, సమురాయ్ సంస్కృతితో ముడిపడిన అతడి జీవితంలోని కీలక ఘట్టాలను కథలో ప్రధానంగా ఆవిష్కరించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఈ సినిమాలో పవన్ కల్యాణ్‌తో పాటు జపాన్‌కు చెందిన ప్రముఖ నటుడు కజుకి కితాමురా కీలక పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన పాత్ర కథలో ఎంత ముఖ్యమైనది అనే వివరాలు మాత్రం ఇంకా వెల్లడించలేదు. కథకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయి యాక్షన్ సన్నివేశాలు, భారీ సెట్స్, విభిన్న లొకేషన్లను ఉపయోగించేందుకు చిత్రబృందం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.'OG 2'కు థమన్ సంగీతం అందించనున్నట్లు సమాచారం. పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. యాక్షన్‌తో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యం ఇస్తూ తొలి భాగం కంటే మరింత భారీ స్థాయిలో సీక్వెల్‌ను రూపొందించాలనే ఆలోచనలో దర్శకుడు ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు పవన్ కల్యాణ్ పుట్టినరోజైన సెప్టెంబర్ 2న 'OG 2' నుంచి అభిమానులకు ప్రత్యేక సర్‌ప్రైజ్ ఇచ్చేందుకు మేకర్స్ ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సందర్భంగా యానిమేషన్ ప్రోమోను విడుదల చేసే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ధృవీకరణ రావాల్సి ఉంది.

పవన్ కల్యాణ్-సుజీత్ కాంబినేషన్‌కు ఇప్పటికే భారీ క్రేజ్ ఉండటంతో 'OG 2'పై అభిమానుల్లో అంచనాలు మరింత పెరుగుతున్నాయి. కథలో కొత్త నేపథ్యం, అంతర్జాతీయ అంశాలు, భారీ యాక్షన్ ఎలిమెంట్స్ జోడిస్తున్నారనే వార్తలు ఈ ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. అధికారిక ప్రకటనలు ప్రారంభమైన తర్వాత సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వరుసగా బయటకు వచ్చే అవకాశం ఉంది.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com. PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034